## 65

# “సమస్తమును నూతనమైనవి”

## (21:1-8)

ప్రకటన నూతనమైనవాటితో నింపబడింది: “క్రొత్త పేరుంది” (2:17; 3:12), “నూతన యెరూషలేము” ఉంది (3:12; 21:2 చూడు), మరియు “క్రొత్త కీర్తన” ఉంది (5:9; 14:3). ఇప్పుడు, 21వ అధ్యాయంలో, “క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిని గూర్చి” మనం చదువుతాం (1 వ.), ప్రభువునొద్దనుండి ఈ ప్రకటన మనకుంది: “ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాను” (5 వ.). తన ప్రతిపాదనలో నొక్కి చెప్పిన పదము “నూతనమైనది”; ఆది భాషలో అక్షరార్థంగా, “Behold, *new* I make all things” అని చెప్పింది. దేవుడు స్వయంగా తానే మాట్లాడిన కొద్ది స్థలాల్లో ఈ గ్రంథమందు యిది యొకటి.[1] ఆయన మాటలు ప్రత్యేకమైన ప్రాముఖ్యతకు ఉద్దేశింపబడినట్టున్నాయి.

నాకు ఎప్పుడు క్రొత్త వస్తువులంటే యిష్టం. నేను బాలుడనైయున్నప్పుడు, స్కూలు సంవత్సర ఆరంభాన్ని యిష్టపడేవాడిని ఎందుకంటె నాకు క్రొత్త బట్టలు వచ్చేయి, క్రొత్త పుస్తకాలు, క్రొత్త పెన్సిల్లు వచ్చేవి. సంవత్సరాల తరబడి క్రొత్తవాటిని చూడడం, వాసన చూడడం వగైరాలతో ఎంజాయ్ చేస్తూ వస్తున్నాను. నేను వృద్ధుడనౌతుండగా, ప్రతిదీ నూతనంగా ఉండే దేశం కొరకు అత్యధికంగా ఎదురు చూస్తున్నాను.

21:1–22:5వరకు, పరలోకం అనబడే ఆ దేశం గూర్చి చెప్పబడుతుందని నేను నమ్ముతాను. ఈ అధ్యాయాలు వ్రాయబడక ముందు, అప్పుడప్పుడు దైవ ప్రేరేపితులైన లేఖకులు ఈ చోటును గూర్చి క్షణిక దర్శనాలు యిస్తుండేవారు, కాని హృదయాలు యింకా అధికమైన దానికొరకు వేగిరపడుతూ ఉండేయి. Batsell Barrett Baxter యిలా రాశాడు,

> బైబిల్లోని అరవైయ్యారులో అరవైయైదు పుస్తకాలు సంపూర్తియైనప్పుడు, చివరి పుస్తకమైన ప్రకటన దాదాపు సంపూర్తిగా వ్రాయబడినప్పుడు, కాలమంతటికొరకు దేవుని వాక్యమంతా రికార్డు చేసే చివరి కాలానికి యింకా కేవలం ఎనిమిది పేరాలే మిగిలి ఉన్నప్పుడు, పరలోకం యొక్క తన చిత్రాన్ని దేవుడు నరునికిచ్చాడు.[2]

ప్రకటన గ్రంథంలో 21, 22 అధ్యాయాలు బహుగా ఎరుకైన భాగమైయుంది. బైబిల్లు కొన్నప్పుడు, ఎలాగున్నాయో, అలాగే ప్రకటనలోని తొలి పేజీలు అంత తేటగా ఉంటాయి కాని మాటి మాటికి చదవడంవలన గాని – మరియు కన్నీటితో తడిచినందున గాని చివరి రెండు అధ్యాయాలు మాసిపోయాయి. ఈ అధ్యాయాలకంటె తక్కువ లేఖన భాగాలు చదవబడతాయి కోట్‌చేయబడతాయి. ఎక్కువ హృదయాలను యింతకంటె ఆదరించేవి లేవు.

ఈ పాఠంలో 21:1-8 చదువుతాం, సమస్తము క్రొత్తదిగా చేయబడే చోటును యిది పరిచయం చేసి సంగ్రహంగా చెప్తుతుంది.

## "ఈ లేఖన భాగం పరలోకం గురించి చెప్పుతుందా?"

మన లేఖన భాగంలోనికి వెళ్లక ముందు, 21, 22 అధ్యాయాలు పరలోకం *గురించి* మాట్లాడుతున్నాయా లేదా అనే విషయాన్ని మనం చర్చించవలసియుంటుంది.

గత పాఠంలో, 20:11-15 భూసంబంధమైన తీర్పులను గూర్చి చిత్రింపబడినట్టు కొందరు వ్యాఖ్యానకర్తల యొక్క విశ్వాసాన్ని నేను ప్రస్తావించాను (ప్రత్యేకించి రోముపై దేవుని తీర్పు). ఆలాగే, 21:1-22:5 యొక్క ఉద్దేశం భూమిమీద సంఘాన్ని చిత్రించడం, ప్రత్యేకించి రోమా హింసాకాండ అంతమైన తరువాత జయోత్సవంతో ఉన్న సంఘమని కొందరు ఒప్పింపబడ్డారు.[3] 20:11-15 భూమిమీద తీర్పు అని నేను అంగీకరిస్తా, కాని మహా అంత్య తీర్పు దినమని నేను నా హేతువులనిస్తాను. ఆలాగే, భూమిమీద[4] ఆదర్శమైన సంఘాన్ని 21:1-22:5 చిత్రిస్తున్నట్టు నేను గుర్తిస్తాను, కాని ఆత్మ యొక్క గృహమైన పరలోకం గురించి ఈ లేఖనం చెప్తుతుందని నేను ఒప్పింపబడ్డాను. Daniel Russell యిలా రాశాడు, "సకల యుగములలోని సంఘము ఈ లేఖన భాగంలోని పరలోకపు వర్ణనయందు కన్పిస్తుంది."[5] Harold Hazelip ఏకీభవిస్తున్నాడు: "ప్రకటన ముగింపు భాగం యొక్క ఉద్దేశం విమోచింపబడినవారి గమ్యమైయుంది."[6]

20:11-15 అంత్య తీర్పు అని నమ్మడానికి నా కారణాలను చెక్ చేయి. దాని విషయంలో నేను రైటైయుంటే, 21, 22లను పరలోకమని చిత్రించడంలో నేను రైటైయుండాలి. "ప్రస్తుత క్రమం గతించిపోవడం, మానవాళికి అంత్య తీర్పు జరిగిపోవడం, దుష్టులకు శిక్ష విధింపబడడం జరిగిపోతే," అప్పుడు "క్రమంలోని తరువాత దృశ్యం సంఘము యొక్క చివరి మహిమ, సమయాన్ని దాటిపోయి దేవునితో విశ్రాంతికి రావడమనేది కార్యకారణ భావమైయుంటుంది."[7]

21:1-22:5 పరలోకాన్ని గూర్చి తెలుపుతుందని నేనెందుకు నమ్ముతున్నానో యింకా ఎక్కువైన హేతువులు చెప్పవచ్చు:

(1) ఇతర బైబిలు రెఫరెన్సుల్లో పరలోకాన్ని గూర్చి మనకు ఏమి తెలుసో దానితో యిక్కడ ఉపయోగింపబడిన భాష పొందిక కలిగియుంటుంది.

(2) "ప్రతి బాష్ప బిందువును" దేవుడు తుడిచివేయును అనే వాగ్దానం (21:4) 7:17లో యింతకు ముందు చనిపోయినవారికి వాగ్దానం చేయబడింది. ఇది తరువాత జీవితానికి సంబంధించిన వాగ్దానమే గాని ప్రస్తుతానికి సంబంధించింది కాదు. ఈ లోకములో, మన దుఃఖాల్లో దేవుడు ఆదరిస్తాడు; తరువాత జీవితంలో, ఆయన మన దుఃఖాలను తొలగిస్తాడు.

(3) "జయించువారి" స్వాస్థ్యము (21:7) దుష్టుల గతితో పోల్చి తారతమ్యం తెలుపబడింది (21:8). నీతిమంతుల దీవెనలు "యుగయుగములున్నట్టే" (22:5), అనీతిమంతుల శాపము "యుగయుగములుంటుంది" (20:10; 20:15; 21:8లను చూడు).

(4) "క్రొత్త ఆకాశము, క్రొత్త భూమికి" సంబంధించిన పేతురు ఉపదేశంతో ఈ లేఖన భాగం సన్నిహితమైన సంబంధం కలిగియుంది. Homer Hailey యిలా అన్నాడు,

> క్రొత్త ఆకాశము క్రొత్త భూమి యొక్క పేతురు వర్ణనను శ్రద్ధగా పఠించడం (II పేతురు 3) యోహాను వర్ణించేదానితో ఆకర్షణీయమైన సమాంతరాన్ని బయలుపరచుతుంది. ప్రతి ఒక్కటి తీర్పుకును, భక్తిహీనుల నాశనమునకును సూచిస్తుంది (II పేతురు 3:7; ప్రకటన 20:13), మరియు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు రాకముందు (II పేతురు 3:13; ప్రకటన 21:1) ప్రస్తుతపు ఆకాశమును భూమియు గతించిపోవడం (II పేతురు 3:10; ప్రకటన 20:11) – మరియు చివరి తీర్పును అటు తరువాత రాబోవునదాని గూర్చి పేతురు యోహానులిద్దరు వ్రాశారు. నేటి సంఘము శ్రమలచేత శుద్ధి చేయబడి పవిత్రపరచ బడడం అనేదానికంటె ... తీర్పు దాటిన తరువాత ఉండబోయే కడపటిదియు శాశ్వతమునైన క్రమాన్ని పేతురు, యోహానులు వ్రాశారు.[8]

(5) గత పాఠంలో గుర్తించినట్టుగా, ప్రకటన యొక్క చివరి అధ్యాయాలు కేవలం "అవే సంగతులు ఎక్కువగా" చెప్పినట్టయితే ఆ గ్రంథం ఒక విధంగా యాంటిక్లైమాక్స్‌గా ముగిసినదైయుంటుంది. 20, 21 అధ్యాయాలు ప్రకటనకు, ఆ మాటకు వస్తే బైబిలు అంతటికి (క్లైమాక్స్) అత్యున్నత స్థాయిని యిస్తుందంటే ఎక్కువ మంది రచయితలు ఏకీభవిస్తారు. 21వ అధ్యాయం వారి బైబిళ్లలోనుండి చింపివేయబడితే తన పాఠకులు ఎలా ఫీలౌతారో Albert Baldinger అడిగాడు: " 'చివరి (వాయిద్యపు) తీగె' పోయిందనే భావంతో వేదింపబడుతూ నీ జీవితపు మిగిలిన కాలమంతా గడుపుతావని అనుమానిస్తా. Handel's 'Messiah'లోనుండి 'హల్లెలూయా పల్లవి' పడిపోయినట్టు ఉంటుంది."[9]

మెస్సీయా యొక్క సంఘ/రాజ్య స్థాపనకు సంబంధించి పాత నిబంధనలోని ప్రవచనాలలో వ్యక్తపరచే అనేకములు వీటికి కౌంటర్ పార్టుగా (సమతుల్యంగా) ఉంటాయని ప్రకటన 21, 22లను భూమిమీదనున్న సంఘాన్ని చిత్రిస్తున్నాయని నమ్మేవారు చూపిస్తారు. "నూతన యెరూషలేమునకు" సంబంధించిన అనేక పదాలు యితర స్థలాలలో సంఘముకు సంబంధించి ఉపయోగించబడిన వాస్తవాన్ని చూడమని మనలను కోరారు (అంటే గమనించ కోరతారు). వారు దృఢముగా చెప్పు మాటలను నేను సందేహించ కుండనే, సంఘానికిని, పరలోకానికిని మధ్య ఉన్న – ఎడబాపజాలని – సన్నిహితమైన దృష్టికి నేను పిలుపునిస్తున్నాను.

అదే నిజ స్థితికి సంఘము పరలోకమనేవి రెండు మూల భాగములైయున్నాయి. ఉదాహరణకు, రెండును "రాజ్యము" అనబడ్డాయి. "రాజ్యము" అనేది దేవుడు ఏలుబడి చేసే ప్రాంతం. ప్రస్తుత కాలంలో, భూసంబంధంగా దాన్ని వ్యక్తపరచేది సంఘము అని పిలువబడింది (మత్తయి 16:18, 19), పరలోక సంబంధమైన దృశ్యం కేవలం పరలోకమనబడింది (మత్తయి 6:9, 10, 20).[10] ఈ విధంగా క్రొత్త నిబంధన రచయితలు రాజ్యంలో ఉండడమంటే సంఘములో ఉండడంగా సూచించేవారు (కొలొస్సయులకు 1:13; హెబ్రీయులకు 12:28; ప్రకటన 1:6, 9; 5:10 చూడు). అదే సమయంలో, రాజ్యంలో (అంటే పరలోకంలో) ఏదో యొక దినాన ప్రవేశింప ఎదురు చూచారు (అపొస్తలుల కార్యములు 14:22; 2 తిమోతి 4:18; యాకోబు 2:5; 2 పేతురు 1:11).[11]

పరలోకానికిని, సంఘానికిని మధ్యనున్న దగ్గర సంబంధాన్ని బట్టి సంఘ సభ్యులచే ప్రస్తుతం ఎంజాయ్ చేయబడే దీవెనలు పరలోక సంతోషాలకు ముందు రుచిగా తలంచవచ్చు. ఈ ఉదాహరణను ఆలోచించు: క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారికందరికి దేవుడు పరిశుద్ధాత్మ అను వరమును అనుగ్రహిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:38, 41, 47). ఈ వరానికి సంబంధించి పౌలు యిలా వ్రాశాడు, "… వాగ్దానము చేయబడిన **ఆత్మ**చేత ముద్రింపబడితిరి. … ఈ **ఆత్మ** మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు" (ఎఫెసీయులకు 1:13, 14ఎ). "You were marked in him with a seal, the promised Holy Spirit, who is a deposit guaranteeing our inheritance" అని NIV అంది. డిపాజిట్ అంటే అడ్వాన్స్; ఏది చివరి పేమెంట్ జరుగుతుందో అదే వస్తువుతో అది కూడియుంటుంది. మన నిత్య స్వాస్థ్యానికి దేవుని ఆత్మ యొక్క ప్రసన్నతను నేడు ఎంజాయ్ చేయడమే మన "గ్యారంటీ" – యిప్పటికంటె మరి ఎక్కువ సన్నిహితమైన బాంధవ్యాన్ని మనం ఎంజాయ్ చేస్తాం (ప్రకటన 21:3).

అందువలన, అప్పటిలో రానున్న మెస్సీయా రాజ్యాన్ని గూర్చి పాత నిబంధన ప్రవక్తలు ప్రకటన 21, 22 పదాలవంటివి వాడడంలో నేను ఆశ్చర్యపడను. సంఘ స్థాపన తనంతట అదే అంతమైయుండదు. నరులను తిరిగి దేవునియొద్దకు తెచ్చుటకు స్థాపించబడింది. భూసంబంధమైన పరదైసులో కోల్పోయినదానిని (ఆదికాండము 2; 3) పరలోక సంబంధమైన పరదైసులో పునరుద్ధరింపబడేలా (ప్రకటన 22:1, 2).

నేను 21:1–22:5ను చర్చించుచుండగా, నా విశ్వాసం ఏమంటే, ఈ లేఖన భాగం పరలోకాన్ని గూర్చి మాట్లాడుతుంది. అంటే, మన చర్చలో సంఘం అలక్ష్యం చేయబడుతుందని దీని అర్థం కాదు. మహిమపరచబడిన సంఘాన్ని మనం చూస్తాం, దేవుని ప్రజలు నిత్య దీవెనలు అనుభవించడం. ఈ అధ్యాయాలలో, ప్రజలు (సంఘం) స్థలము (పరలోకం) మధ్యగల వ్యత్యాసాన్ని వేరుపరచడం తరచుగా కష్టమైయుంటుంది.

## "పరలోకాన్ని గూర్చి ఈ లేఖన భాగం ఏమి చెప్పతుంది?"

మనం యింతకు ముందే చూచినట్టు, మొదటి ఎనిమిది వచనాలు పరలోకం యొక్క క్రొత్త తనంమీద నొక్కి చెప్పబడ్డాయి. ఆత్మచే ప్రేరేపితుడైన యోహాను పరలోకం ఎంత అద్భుతంగా ఉంటుందో నొక్కి చెప్పడానికి మానవ భాషను దాని పరిమితివరకు లాగాడు.

### నూతన పరిసరము (21:1)

అపొస్తలుడు యిలా ప్రారంభించాడు, "అంతట నేను క్రొత్త ఆకాశమును[12] క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను" (1ఎ వ.). మన గత పాఠంలో, "భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి గతించి పోయినట్టు" చూచాం. "వాటికి నిలువ చోటు కనబడకపోయెను" (20:11). ఇందులో ఒక ఉద్దేశమేమంటే, "క్రొత్త ఆకాశానికి," "క్రొత్త భూమికి" మార్గం ఏర్పాటు చేయదానికి.

"క్రొత్త భూమి" అనే ప్రయోగం చేర్చబడడంతో రచయితలు దిగ్భ్రమచెందారు. భౌతికమైన భూమి పునర్నిర్మాణము చేయబడుతుందని సవిస్తరంగా సిద్ధాంతాలను కల్పన చేశారు. ఏదియెలాగున్నా, భౌతికమైన విశ్వం లయపరచబడుతుందని బైబిలు తేటపరచింది.[13] "ఆకాశమును భూమియు గతించును" అని ప్రభువైన యేసు తేటగా చెప్పారు (మత్తయి 24:35; మత్తయి 5:18 చూడు). సృజింపబడినవి తొలిగించ బడతాయని హెబ్రీయులకు రచయిత అన్నాడు (హెబ్రీయులకు 12:27). "ఆకాశములు రవులుకొని లయమై పోవునట్టియు, పంచభూతములు మహావేంద్రముతో కరిగిపోవునని" పేతురు నొక్కి చెప్పాడు (2 పేతురు 3:12).

అలాటప్పుడు, "క్రొత్త భూమి" అనే ప్రయోగాన్ని యోహాను ఎందుకు ఉపయోగించాడు? విషయముల క్రమము ఉద్రేకం కలిగించేలా మార్పు చెందడాన్ని వర్ణించడానికి యోహాను మునుపటి దైవప్రేరేపితులుగా రచయితలనుండి ఈ పదాలను అప్పు తెచ్చుకొంటున్నాడు. "క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి" అనే ప్రయోగాన్ని మెస్సీయాకు సంబంధించిన ప్రవచనాల భాగంగా యెషయా ఉపయోగించాడు (యెషయా 65:17; 66:22లను చూడు). పరలోకంవైపు తేరి చూస్తూ పేతురు పదజాలాన్ని ఉపయోగించాడు (2 పేతురు 3:13).

పైగా, దైవ ప్రేరేపణచే, యోహాను తన పాఠకులకు పరిచయమున్న పదాలనే ఉపయోగిస్తున్నాడు, మొదట (భౌతికమైన) సృష్టిని గూర్చి చెప్తూ "దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని మోషే అన్నాడు (ఆదికాండము 1:1). ఇప్పుడు, రెండవ (ఆత్మ సంబంధమైన) సృష్టిని వర్ణించుతూ, తాను "క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచినట్టు" యోహాను చెప్పాడు. భౌతికమైన సృష్టి యావత్తును "భూమ్యాకాశములు" అనే ప్రయోగంతో మోషే చుట్టివచ్చినట్టే (అపొస్తలుల కార్యములు 4:24; 17:24 చూడు), "క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు" అనే యోహాను ప్రయోగం ఆత్మసంబంధమైన (శాశ్వత) సృష్టి యావత్తును స్వీకరిస్తుంది.

ఈ ప్రస్తుత విశ్వం తొలిగింపబడినప్పుడు, మనం ఉనికి కలిగియుండడానికిని పని చేయడానికిని తగిన వాతావరణం యింకా ఉందని "క్రొత్త ఆకాశము," "క్రొత్త భూమి" అనే పదాలు నమ్మిక పుట్టిస్తాయి. పునరుత్థానం తరువాత శరీరాలు లేని ఆత్మలుగా ఉండమని, మరల మనకు శరీరాలు యివ్వబడతాయని – ఆత్మ సంబంధమైన దేహాలు, మహిమాయుక్తమైన దేహాలు – అయినా అవి దేహాలేయని పౌలు అంటాడు (1 కొరింథీయులకు 15:35, 42–44; 2 కొరింథీయులకు 4:16–5:4).[14] ఆత్మ సంబంధమైన ఆ దేహాలు జీవించి పని చేయడానికి స్థలం కావాలి. మన భౌతికమైన దేహాలకు భౌతికమైన "భూమ్యాకాశం" ఎంత అవసరమో, ఆత్మ సంబంధమైన భూమ్యాకాశాలు మన ఆత్మకు అంత అవసరం. "నేను మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను అని ప్రభువు వాగ్దానం చేశారు" (యోహాను 14:2). అలా సిద్ధపరచబడిన స్థలాన్ని "క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి" అని పరిశుద్ధాత్మ పిలిచాడు.

ఏదియెలాగున్నా, "నూతన ఆకాశము," "నూతన భూమి" అనే పదాలతో లేక ఈ రెండు మండలముల మధ్య ఊహించబడిన ఏ వ్యత్యాసాన్నైనా అధిక అక్కరతో చూడవద్దు.

"నూతన యెరూషలేము దిగి వచ్చిన తరువాత భూమికి ఆకాశానికి వ్యత్యాసం కన్పించినట్టు లేదు"[15] అని Leon Morris అన్నాడు. ఆ సమయంలో, "ఆ రెండింటి మధ్య వ్యత్యాసం మరువబడినట్టుంది" అని G. B. Caird అన్నాడు.[16]

వచనం 1 చివరిలో యింకొక చిక్కు ముడి ఉంది: "సముద్రమును ఇకను లేదు" (1బి వ.).[17] ప్రకటనలోని "సముద్రము" అనేది వేరు చేయుట అనే బహు ప్రజాదరణ పొందిన సిద్ధాంతం ఉంది. మధ్యధరా సముద్రము యోహానును ఆసియాలోనున్న తన క్రైస్తవ సహోదరులనుండి వేరు చేసింది. అలాగే, ప్రకటనలో ముందుగా, సింహాసనము ముందు దేవునిని మానవాళినుండి వేరుచేసినట్టు చిత్రింపబడిన సముద్రముంది (4:6).[18] ఇప్పుడు సముద్రం వెళ్లిపోయింది, ఆయన తన ప్రజల మధ్య నివసించనున్నట్టు దేవుడు ప్రకటించాడు (21:3).[19]

"సముద్రము ... లేదు" అనే మాటలు – నూతన భూమ్యాకాశాలు సంపూర్ణంగా వేరైనవి అనే వాస్తవాన్ని ఉద్రేక పూర్వకంగా చెప్పనుద్దేశించాయి. మన ప్రస్తుత భూమికి మూడు బాగాలు నీరు. అది అలా లేకుంటే, ఈ గ్రహం మీద జీవితం సాధ్యం కాదని మనకు తెలుసు. దీనికి భిన్నంగా, "నూతన భూమికి" సముద్రము లేదు. అది వింతైనది. అది నూతనమైయ్యింది.

లేఖనం మీద నొక్కి చెప్పడానికి యిది నన్ను వెనుకకు తెచ్చింది: ఆకాశము యొక్క *క్రొత్తదనం.* 1నుండి 8 వచనాలవరకు "క్రొత్త" అని తర్జుమా చేయబడింది *kainos* అనే గ్రీకు పదం, స్వభావంలో లేక రకంలో క్రొత్తది అని అర్థం.[20] "అదే వస్తువు యొక్క క్రొత్త నకలు కొరకు" యోహాను చూడడం లేదు.[21]

**నూతన వాస స్థలము (21:2ఎ)**

యోహాను యిలా కొనసాగించాడు, "మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము ... దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని" (2ఎ వ.). ముందుగా ప్రకటనలో, "పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును" అని ప్రభువైన యేసు సూచించాడు (3:12).[22]

క్రొత్త నిబంధనలో పలుమార్లు "పాత" (భూ సంబంధమైన) (పాలస్తీనా పట్టణమైన) యెరూషలేమునకును, "నూతన" (పరలోక సంబంధమైన) యెరూషలేమునకును తారతమ్యం చూపబడింది. ఉదాహరణకు, గలతీయులకులో పౌలు యొక్క దృష్టాంతములో, ఈ హాగరు "... ప్రస్తుతమందున్న యెరూషలేము దాని పిల్లలతో కూడ దాస్యమందున్నది గనుక ... అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది; అది మనకు తల్లి" అని చెప్పాడు (గలతీయులకు 4:25, 26). మరల, యూదా మతంపైన క్రైస్తవ్యం మేలైనది అని నొక్కి చెప్పుతూ హెబ్రీయులకు లేఖకుడు యిలా వ్రాశాడు,

> ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి

న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును … మీరు [క్రైస్తవులు] వచ్చియున్నారు (హెబ్రీయులకు 12:22–24).

యోహాను ప్రకటన వ్రాస్తున్నప్పటికి 20 సంవత్సరాల ముందే "పాత" యెరూషలేము రోమీయులచే నాశనం చేయబడింది. అయితే క్రైస్తవులు "నూతన" యెరూషలేము – "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో" – ఆ శాశ్వత పట్టణమునకు క్రైస్తవులు ఎదురు చూడగలుగుతూ ఉంటారు (హెబ్రీయులకు 11:10; హెబ్రీయులకు 13:14 చూడు). ఆ పట్టణము 21:10–22:5వరకు వర్ణించబడింది.

పరలోకాన్ని గూర్చి మనం ఆలోచిస్తుండగా, పురములు పట్టణముల విధానాల్లోనే మనం ఆలోచించాలి. William Hendriksen "స్థిరమైన నివాసము అనే భావనను పట్టణమనేది మన మనస్సుకు పిలుపునిస్తుంది, గొప్ప సంఖ్యలో నివాసులు, క్షేమము, భద్రత, సహవాసము, సౌందర్యము మనస్సుకు తట్టుతాయి" అని అన్నాడు.[23] పరలోకము ఒంటరిగా ఉండే చోటు కాదు; జీవిస్తాము, పనిచేస్తాము, యితరులతో కలిసియుంటాం.

"నూతనమైన యెరూషలేము" "పరలోకమందున్న దేవుని యొద్దనుండి" దిగి వచ్చుట అనే వాస్తవం భూమిమీదనున్న సంఘాన్ని యిది సూచిస్తున్నట్టు కొందరికి చిత్రింపబడింది. "పరలోకము పరలోకమునుండి ఎలా దిగి రాగలదు?" అని వారు అడుగుతారు.[24] ఇది సింబాలిజం అనే వాస్తవపు దృష్టిని వారు పోగొట్టుకున్నట్టున్నారు. "నూతన యెరూషలేము" పరలోకంనుండి భూమిమీదికి అక్షరార్థంగా దిగి రాదు. ఆ భూమి గతించిపోయినందున, ఆ పాత భౌతికమైన భూమిమీదికి అది దిగి రాదు. పైగా, మనం అంతకు ముందుగానే చూచినట్టు, "క్రొత్త ఆకాశమును," "క్రొత్త భూమికిని" మధ్యనున్న ఏ వ్యత్యాసమైనా త్వరలోనే పడవేయబడింది. "పరలోకమునుండి దిగి వచ్చుట" అనే మాటల ఉద్దేశం దాని దిశనో లేక గమ్యాన్నో సూచించడం కాదు, దైవికమైన మూలాన్ని చూపనుద్దేశింప బడింది.[25] "నిత్యత్వపు ధన్యత మానవుడు సంపాదించుకొన్నది కాదు, దేవుని యొద్దనుండి వచ్చే బహుమానమే."[26]

**నూతన ఆనందము (21:2బి)**

21వ అధ్యాయం సంఘాన్ని గూర్చి మాట్లాడుతుంది,[27] కాని అది భూమిమీదనున్న సంఘాన్ని గూర్చి కాదు. (పరలోకం అనే) స్థలానికిని (సంఘము) అనే జనానికి మధ్య ప్రకటనలో తేడా చూపడం తరచుగా కష్టమని నేను ముందుగానే ప్రస్తావించాను. ఆ వాస్తవాన్ని వచనం 2 ఉదహరిస్తుంది. పట్టణమనే అలంకారాన్ని ఉపయోగించిన తరువాత, యోహాను మరొక సింబల్‌కు మార్చాడు: ఆ పట్టణము "తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడింది" (2బి వ.). కొంచెంసేపు తరువాత, పట్టణము "పెండ్లి కుమార్తె అనగా గొఱ్ఱెపిల్ల యొక్క భార్య" అని వర్ణింపబడింది (9 వ.).

సంఘము క్రీస్తువారి పెండ్లికుమార్తెగా పౌలు సూచించాడు (ఎఫెసీయులకు 5:22–32; 2 కొరింథీయులకు 11:2; రోమా 7:4ను చూడు). "అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను

మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకునే" సమయం వస్తుందని అతడు తెలిపాడు (ఎఫెసీయులకు 5:27). 21:2 "దేవుని సంఘాన్ని గూర్చి మాట్లాడబడిందని, యిప్పుడే మహిమపరచబడి తన విమోచకునితో పరిపూర్ణమైన సహవాసం అనుభవించ సిద్ధపడిందని" ఎక్కువ మంది రచయితలు అంగీకరిస్తారు.[28]

19వ అధ్యాయంనుండి, "గొఱ్ఱెపిల్ల యొక్క వివాహమును గూర్చి" (19:7) మరియు ఆయన "పెండ్లి విందును గూర్చి" మనం ఎదురు చూస్తున్నాం (19:9).[29] చివరికి, 21:2లో దాన్ని కొనియాడే లేక జరుపుకునే సమయానికి మనం తేబడ్డాం. "పరలోకంలో అత్యధికంగా ఆనందించే సమయం" గొఱ్ఱెపిల్ల వివాహ సమయం అని ఒకతను అన్నాడు.

"తన భర్తకొరకు అలంకరింపబడిన" పెండ్లి కుమార్తె అనేది సంఘము యొక్క మహిమను గూర్చిన సింబాలిజం. నేను సంవత్సరాలుగా పెండ్లిండ్లు చేసే కాలమంతటిలో, అందవికారంగా ఉన్న పెండ్లి కుమార్తెను నేనెన్నడు చూడలేదు. ఆమెను రూపాంతరం చేసే ఏదో పెండ్లికుమార్తెలోనుండి ప్రకాశిస్తున్నట్టుంటుంది. పైగా, ఈ వివాహమనే అలంకారం సంఘముకొరకు కొనసాగింపబడే యేసుని ప్రేమను గూర్చి మాట్లాడుతుంది.

**నూతన సన్నిహితత్వం (21:3, 7బి)**

"సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము వింటినని"[30] యోహాను చెప్పాడు (3ఎ వ.). మాట్లాడింది ఎవరో మనకు చెప్పబడలేదు, నాలుగు జీవులలో ఒకడై యుండవచ్చు.[31] "ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది" అని ఆ స్వరము చెప్పింది (3బి వ.). ఇశ్రాయేలీయుల శిబిరముల నడిమధ్యను వేయబడిన ప్రత్యక్ష గుడారాన్ని యిది మనకు జ్ఞాపకం చేస్తుంది. దేవుడు తమతో కూడ ఉన్నట్టు ఇశ్రాయేలీయులకు ఆ గుడారమే రుజువు.

ఇంకా ఆ స్వరము ఏమి చెప్పిందంటే, "ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు,[32] దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును"[33] (3సి వ.). "నేనతనికి దేవుడనై యుందును అతడు నాకు కుమారుడై యుండును" అని 7వ వచనంలో దేవుడు ఈ నూతన బాంధవ్యం యొక్క సన్నిహితత్వాన్ని దృఢంగా చెప్తున్నాడు (7బి వ.).[34]

ఇప్పుడు ఎంజాయ్ చేసే దీవెన పరలోకమందు పరిపూర్ణంగా చేయబడుతుందనేదానికి యిది బహు ఉత్తమమైన ఉదాహరణ. నమ్మి బాప్తిస్మం పొందడం ద్వారా మనం దేవుని కుమారులు కుమార్తెలమయ్యాం (గలతీయులకు 3:26, 27; 4:7). "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే" అని యోహాను వ్రాశాడు (1 యోహాను 3:1). దేవునితో నేడు మనం ప్రత్యేకమైన బాంధవ్యాన్ని ఎంజాయ్ చేస్తున్నాం. ఆయన సన్నిహితత్వాన్ని, ఆయన ప్రేమను మనం యిప్పుడు ఎరుగుదుము. అయితే అప్పుడు – దేవుని సముఖములో మనం నిలిచినప్పుడు, ఆయన ప్రేమ మనలను ఆవరించి, మనలను ముంచివేస్తుంది – అప్పుడు దేవుని పిల్లలంటే ఏమో నిజంగా మనం అర్థం చేసికొందాం!

**నూతన మృదుత్వము (21:4)**

ఈ నూతన సన్నిహితత్వము యొక్క ఫలితం ఏమైయుంటుంది? "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును,[35] మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెను" (4 వ.).

లోకంలో పాపం ప్రవేశించిన నాటనుండి కార్చబడిన కన్నీటి కడలిని గూర్చి ఆలోచించు. పరలోకంలో, దేవుడు ప్రతి కన్నీటి బిందువును ఆరిపోజేస్తాడు! (ఈ సంగతి ఓ చిన్న బాలిక విన్నప్పుడు, "దేవునికి చాలా పెద్ద చేతిగుడ్డ ఉండాలి అని అన్నది!") దేవుడు "వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును" అని ఆది భాష అక్షరార్థంగా చెప్పుతుంది. ఆయన మన కన్నులను కేవలం ఆరిపోజేయడం మాత్రమే గాక; కన్నీటిని కలిగించే హేతువును తొలిగిస్తాడు.

మన కన్నీటికి ప్రధాన మూలము మరణం. మనలో ఎక్కువమంది తెరువబడిన సమాధుల యెదుట నిలిచి మన ప్రియులైన ఒకరికి వీడ్కోలు చెప్పియుంటాం. పరలోకములో, "మరణము ఇకను ఉండదు" (20:14 చూడు). ఈ విధంగా ఆదికాండము యొక్క శాపం తొలిగింపబడుతుంది (ఆదికాండము 3:3, 19 చూడు)!

"దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను" ఇక ఉండదు ఎందుకంటె మొదటి సంగతులు గతించిపోయాయి. లోకంలో పాపం ప్రవేశించిన నాటనుండి మన జీవితాలను పాడు చేసిన ప్రతిదీ అదృశ్యమౌతుంది.

పరలోకాన్ని పాజిటివ్ (అనుకూలమైన) మాటల్లో గాక నెగెటివ్ (వ్యతిరేకమైన) పదాల్లో నాల్గవ వచనం ఎందుకు వర్ణించింది? వాగ్దానాలతో దాన్ని ప్రజలు గుర్తిస్తారని కాబోలు. అందరికి దుఃఖమంటే తెలుసుగాని ప్రతి ఒక్కరికి ఆనందం తెలియకపోవచ్చు. కొందరు ఎన్నడూ నవ్వకపోవచ్చు, కాని అందరు ఏడ్చినవారే. బాధనుండి కొందరు ఎన్నడు విడుదల పొందకపోయి ఉండవచ్చు, బాధ అనుభవించడం అంటే ఏమో అందరికి తెలుసు. వ్యాధి, దుఃఖము అనేవి గత కాలపు సంగతులని, ప్రతి ఒక్కరు నిత్యమైన ఆనందాన్ని ఎరుగగలిగే ఒక స్థలముందని గ్రహించడం ఆశ్చర్యం కాదా?

4వ వచనంలో ఉన్న దీవెనలన్నీ ఉన్న ద్వీపం ఒకటి ఉందని ప్రజలు ఒప్పింపబడితే, – కన్నీళ్లు లేని, మరణం లేని, బాధ లేని ఒక ద్వీపం – ఆలాటి నివాసానికి చేరడానికి తమకు కలిగినవన్నియు అమ్మివేసికోరా? ఎక్కడ ఈ వాగ్దానాలన్నీ నిజమైయున్నాయో ఆలాటి ఒక స్థలముంది – అయినా వారు అక్కడికి వెళ్లతారా లేదా అనే విషయంలో జనులు పట్టనట్టు ఉండడం బహు వింతగా ఉంది!

**నూతన సంతుష్టి (21:6బి)**

3, 4 వచనాలకు దగ్గర సంబంధం కలిగి 6వ వచనంలోని వాగ్దానముంది. పరలోకంలో ప్రతి అవసరతను ఆయన సంతృప్తిపరచునని దేవుడు వాగ్దానం చేశాడు: "దప్పిగొనువానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును" (6బి వ.).[36]

ఈ వాగ్దానాన్ని అభినందించడానికి, ప్రకటన యొక్క తొలి పాఠకుల స్థలంలో

నిన్ను నీవు పెట్టుకోవాలి: వాతావరణం ఎండిపోయినట్టుంది; నీరు అరుదై బహు ప్రశస్తమైన వస్తువైయుంది. ఆ దినాన, భూమిలోనుండి ఉబుకుకొంటూ వచ్చే నీటి బుగ్గకంటె మానవ ఆత్మ సంబంధమైన అవసరతలు తీర్చడానికి దేవుని అద్భుతమైన ఏర్పాటుకు తగిన వేరొక ఉదాహరణ లేదు.

బైబిల్లో, పవిత్రమైన, ఉన్నతమైన, ఘనమైనదాన్ని గాఢంగా అభిలషించడాన్ని సూచించడానికి దాహమును ఉదాహరణగా ఉపయోగించేవారు (కీర్తన 36:9; 42:1; 63:1 చూడు). "నీతికొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు వారు తృప్తిపరచబడుదురు" అని ప్రభువైన యేసు అన్నారు (మత్తయి 5:6). "జీవజలము" చేత జనుల తృష్ణను తీర్చడానికి ఆయన వాగ్దానం చేశాడు (యోహాను 4:10; యోహాను 7:37 చూడు). ఈ జీవితంలో, ఆత్మ సంబంధమైన దాహము పాక్షికంగా తృప్తిపరచబడుతుంది, ప్రభువు "జీవజలముల బుగ్గల యొద్దకు" వారిని నడిపించునప్పుడు (ప్రకటన 7:17), తరువాత జీవితంలో అది సంపూర్ణంగా తీర్చబడుతుంది. అప్పుడు, "స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనమునొద్దనుండి ప్రవహించు" దాని ప్రక్కన మనం విశ్రమిస్తాం (22:1).

దేవుడు ప్రసాదించునవి "ఉచితము" అనే సంగతిని గమనించు. Joe Jones యిలా అన్నాడు, "మనుష్యుని పక్షంగా అవి ఉచితము ఎందుకంటె వాటిని మనమెన్నడు సంపాదించలేము లేక పాత్రులము కాము."[37] మహా ధనవంతులు కొనలేనివాటిలో పరలోకం ఒకటి. అద్భుతమైన ఆయన కృపకు దేవునికి స్తోత్రములు!

**నూతనమైన అభయం (21:5బి, 6ఎ, బి)**

ఈ మహా అద్భుతమైన వాగ్దానాలు నిశ్చయమైనవని మనకు ఎలా తెలుసు? యోహానుకు ప్రభువు యిలా తెలిపారు: "ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి గనుక వ్రాయుము"[38] (5బి వ.; హెబ్రీయులకు 6:18; 2 తిమోతి 2:13లను చూడు). దేవుడు చెప్పినదానిమీద మనం ఆధారపడవచ్చు!

ప్రభువు కొనసాగించారు, "It is done" (6ఎ వ.). లేఖనం అక్షరార్థంగా "*They* are done" "సమాప్తమైనవి" – అంటే, దేవుడు వాగ్దానం చేసిన ప్రతిదీ ఆయన వాగ్దానాలు ఎంత నిశ్చయమైనవంటే, "అవి నిజంగా జరిగినట్టే" భావింపబడ్డాయి.

భవిష్యత్తుకు సంబంధించి మనం ఎందుకు నమ్మిక కలిగియుండగలం? దేవుడు నిత్యుడు గనుక. "నేనే అల్ఫాయు ఓమెగయు, అనగా ఆదియు అంతమునైయున్నవాడను" అని ఆయన తెలిపారు (6బి వ.).[39] "అల్ఫా" మరియు "ఓమెగ" అనేవి గ్రీకు అక్షరమాలలో మొదటిది, కడపటిది.[40]

# AΩ

ప్రకటన ఆరంభంలో అదే పదజాలం వాడబడింది (1:8; 1:17; 3:14లను చూడు). అక్కడ రోముకు ముందు ప్రభువు ఉన్నట్టును, రోము గతించిపోయిన తరువాత కూడను

ఆయన ఉంటాడు అనే ఆలోచనను నొక్కి చెప్పింది.[41] ఇక్కడైతే, ప్రభువు ప్రారంభించినదాన్ని ఆయన ముగిస్తాడు అనే ఉద్దేశంతో చెప్పబడింది. ఆయన వాగ్దానం చేసిన దానిని నెరవేర్చుతాడు.[42] ఆయన తన వాగ్దానాలమీద తన సంతకం పెట్టారు అన్నట్టు (22:13 చూడు).[43]

**నూతన పరిశుద్ధత (21:7ఎ, 8)**

మన మనస్సులు భవిష్యత్తుకు మళ్లించేలా లేఖన భాగం చేసింది – కాని తరువాత వచనం తటాలున వర్తమాన కాలానికి తెస్తుంది: "జయించువాడు[44] వీటిని స్వతంత్రించు కొనును[45] …" (7ఎ వ.). రాబోవు జీవితాన్ని గూర్చి సోమరితనపు కుతూహలాన్ని సంతుష్టిపరచడం పరిశుద్ధాత్మ యొక్క ఉద్దేశం కాదు, కాని బహుగా క్రైస్తవులను బలపర చుటయైయుంది.

"జయించువాడు లేక జయించువానికి" అనే ప్రయోగం మనకు పరిచయమే. ఏడు సంఘముల ఉత్తరాల్లో అది మాటిమాటికి ఉపయోగించబడింది (2:7, 11, 17, 26; 3:5, 12, 21).[46] 21:7లో దాని ప్రయోగము మిగిలిన వాగ్దానాలను చుట్టివస్తుంది. "నీవు ఈ దీవెనలు అనుభవించగోరితే, నీవు జయించువాడవైయుండాల అని చెప్పినట్టుంది. విశ్వాస్యతను మరణంవరకు కాపాడుకోవాలి" (2:10).

జయించడానికి బదులు – దోషముచే, శోధనచే, భయపెట్టబడడంచే జయింపబడితే ఏమౌతుంది? 8వ వచనం అపనమ్మకస్థుల గమ్యాన్ని దాఖలు చేస్తుంది:

> పిరికివారును,[47] అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము.

ప్రభువుకు నమ్మకంగా ఉంటారో లేదో నిర్ణయించుకొనడానికి ఈ వచనం ప్రత్యేకించి మొదటి శతాబ్దపు పాఠకులకు వర్తిస్తుంది: హింసింపబడతారనే భయముతో ముంచివేయబడే "పిరికివారు" (2:10 చూడు). "అవిశ్వాసులు" పడిపోకుండ తమ్మును నిలబెట్టగలిగిన బలీయమైన విశ్వాసంలేనివారిని అవిశ్వాసులన్నారు (14:12). "అసహ్యులు" అనేవారు మహా బబులోను యొక్క హేయమైన కార్యములలో పాలుపొందే వారు (17:4, 5).[48] "నరహంతకులు" నమ్మకమైన క్రైస్తవుల మరణాలకు తోడ్పడేవారు (16:6; 17:6; 18:24).[49] వ్యభిచారులు మాంత్రికులు విగ్రహారాధనతో సంబంధం గలవారు[50] – ప్రత్యేకించి కైసరు ప్రతిమకు నమస్కారము చేసినవారు (2:14, 20, 21; 9:21; 14:8). "అబద్ధికులు" యేసు దేవుని కుమారుడని ఒప్పుకొననివారికి దేవుడు పెట్టిన తీవ్రమైన పేరు (14:5 చూడు).

సాధారణమైన వర్తింపు కూడ చేయనగును. ఈ పాపాలు మనలను పాడు చేయుటలో కొనసాగుతాయి. వీటిని గూర్చి మనం జాగ్రత్తపడాలి.[51]

## ముగింపు (21:5ఎ)

మన లేఖన భాగంలోని కేంద్రమైన వాగ్దానం ఎంత అద్భుతమైనది: "సింహాసనాసీనుడై యున్నవాడు – ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను" (5ఎ వ.)!

వాగ్దానము వర్తమాన కాలంలో ఉంది. ఇంతకు ముందే దేవుడు చాలవరకు నూతన మైనవిగా చేశాడు. "క్రొత్త ఆజ్ఞతో" (యోహాను 13:34). మనకు "క్రొత్త నిబంధన" ఉంది (2 కొరింథీయులకు 3:6; హెబ్రీయులకు 8:8, 13; 9:15; 12:24). క్రీస్తులో, మనము నూతన సృష్టి (2 కొరింథీయులకు 5:17; గలతీయులకు 6:15; ఎఫెసీయులకు 4:24; కొలొస్సయులకు 3:10లను చూడు). మనము "నూతనమైనదియు జీవము గలదియునైన" మార్గంలో ఉన్నాం (హెబ్రీయులకు 10:20). ఒక రోజున సమస్తమును నూతనమైనవిగా చేయబడతాయి! పరలోకానికి వెళ్లాలని యిది నీకు వాంఛ కలిగించలేదా? పరలోకానికి వెళ్లాలనే బాధ అది నీకు కలిగించలేదా?

పరలోకము సిద్ధపడిన ప్రజలకు సిద్ధపరచబడిన స్థలము. నీవు పరలోకానికి వెళ్ల సిద్ధపడ్డావా? విశ్వాసము విధేయత ద్వారా నీవు ప్రభువు యొక్క కనికరమును అంగీకరించావా (మత్తయి 7:21)? నీవు నీ పాపముల విషయం పశ్చాత్తాపపడ్డావా (లూకా 13:3)? బాప్తిస్మం ద్వారా నీ విశ్వాసాన్ని వ్యక్తపరచావా (మార్కు 16:16)? నీవు చేసికొన్న సమర్పణకు నమ్మకంగా ఉన్నావా (ప్రకటన 2:10)? ఈ లోక సంబంధమైన ఒత్తిడి, చింత నీ హృదయంలోనుండి ప్రేమను ఊపిరి తిరుగకుండ చేసిందా? (మత్తయి 13:21, 22 చూడు.)

పరలోకం పోగొట్టుకున్నాడంటే, లోకంలో ఒకడు ఏమి సాధించినా విశేషమేమీ లేదు. "భళా, నమ్మకమైన మంచి దాసుడా!" అనే మాటలు చివరకు వినగలిగితే ఏ మనిషి జీవితము వ్యర్థం కాలేదు. నీవు క్రీస్తు సేవకుడవు కాగోరితే, నేడే అలా చేయి!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించితే, మొదటి పాయింటులోనే ఈ మెటీరియల్ అంతా కవర్ చేయడం అవసరం. దీనినంతటిని ఉపయోగించుకొనడానికి నీవు తీర్మానించుకుంటే సంఘము పరలోకము అనేవి "యిప్పుడు," "అప్పుడు" చార్టుతో పోల్చి చూడు (లేక, భూమిమీదనున్న రాజ్యము పరలోకములో ఉన్న రాజ్యము). మొదటి గీతల్లో, సంఘమందు నేడు అనుభవించబోతున్న దీవెనలను పేర్కొంటూ, రెండవ గీతల్లో పరలోకమందు వాటిని పూర్తిగా సంపూర్ణంగా అనుభవించబోతున్న సంగతి తెలుపు.

పరలోకాన్ని గూర్చిగాని ఈ లేఖన భాగం మీదగాని ప్రసంగించడానికి సాధారణంగా ప్రసంగించే మెటీరియల్‌కు తక్కువ ఏమీలేదు. పేర్లుకు కూడా కొదువలేదు: "క్రొత్త ఆకాశము క్రొత్త భూమి"; "సమాప్తమయ్యింది"; "నూతనత్వపు వాగ్దానాలు"; "నిజమైన 'నూతన యుగం.' " "యిక ఏమీ లేదు" అనే శీర్షికను ఉపయోగించవచ్చు.

మన లేఖనంలోని చిన్న భాగాలే పాఠాలకు ఆధారాలుగా చేసికోవచ్చు. 21:8 తీసి "నరకంలో ఎవరెవరు" అని ప్రసంగించవచ్చు. 21:4 తీసికొని "పరలోకంలో ఉండనివి" అని చెప్పవచ్చు (21:1, 22, 23, 27; 22:3, 5 చూడు).

కావాలనుకుంటే, 21, 22 అధ్యాయాలు ఒకటిగా చదువవచ్చు. Wiersbe అవుట్‌లైన్: (1) పట్టణపు పౌరులు (21:1–8); (2) పట్టణపు గుణము (21:9–22:9); (3) పట్టణపు సవాలు (22:6–21).

---

సూచనలు

[1]1:8లో దేవుడు మాట్లాడియుండవచ్చు. "నాథా! ఎందాక" అని "ప్రకటన 1లో" కన్పించే పాఠం 49వ ఫుట్‌నోట్ చూడు. ఆయన 16:1 మరియు 16:17లో మాట్లాడి యుండవచ్చు. "ప్రకటన, 4లో" కన్పించే "దేవుని జ్ఞాపకం చేసికొన్నప్పుడు," "మన సంకటములకు దేవుని నిందించుట" అనే పాఠాలను చూడు. [2]Batsell Barrett Baxter, *If I Be Lifted Up* (Nashville: Gospel Advocate Co., 1956), 115. [3]ప్రిమిల్లేనియలిస్టులకు యింకో వ్యాఖ్యానముంది: ప్రకటన 21, 22ల్లోని "నూతన యెరూషలేము," క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనకు సిద్ధపరచబడి పునర్నిర్మాణము చేయబడే భూ సంబంధమైన పాలస్తీనా పట్టణమంటారు. "యెరూషలేము" అక్షరార్థంగా తీసికొన్నట్టయితే, 21:16లో కొలతలు కూడ తీసికోవాలి. పాలస్తీనా 150 మైళ్లు బై 70 మైళ్లు; 1,500 మైళ్ల చదరానికి పట్టణంలో స్థలము లేదు! [4]భవిష్యత్తులో ఒక దినాన తీర్పు దినం ఉందని, దానివెంట దుష్టులు నిత్య నరకానికి వెళ్లేది, నీతిమంతులు పరలోకానికి వెళ్లేది వాస్తవమని అంగీకరించేవారితో ప్రకటన 21:1–22:5 భూమిమీదనున్న నేటి సంఘాన్ని చిత్రిస్తుందనేవారితో నాకు ప్రధానమైన అనంగీకారం లేదు. [5]Daniel Russell, *Preaching the Apocalypse* (New York: Abingdon Press, 1935), 235. [6]Harold Hazelip, *The Lord Reigns: A Survey of the Book of Revelation* (Abilene, Tex.: Herald of Truth, n.d.), 22. [7]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 404. [8]Ibid., 405-6. [9]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 122. [10]దేవుని రాజ్యం మీదనున్న సాధారణ చర్చకొరకు "క్రీస్తుతో కూడ రాజ్యము చేయుటను" చూడు. సంఘమే రాజ్యమన్న చర్చ పలుమార్లు మన పఠనంలో జరిగింది. హెబ్రీయులకు 12:22–24లో రాజ్యము యొక్క భూసంబంధమైనవి, పరలోక సంబంధమైనవి ఏకం చేయబడ్డాయి.

[11]"దేవుని రాజ్యము," "పరలోక రాజ్యము" అనే మాటలు క్రొత్త నిబంధనలో కన్పించినప్పుడు, ఆ మాటలు పరలోకానికి లేక సంఘానికి చెందినట్టు నీవు ఎలా తెలిసికొంటావు? భూసంబంధమైన రాజ్యము (సంఘము) లేక పరలోక సంబంధమైన రాజ్యము (పరలోకము) అనే వ్యత్యాసం తెలిసికొనడం కష్టమైనప్పుడు, ఆ రెండింటికి మధ్య సంబంధాన్ని అది సూచిస్తుంది. [12]1వ వచనంలో "పరలోకము" దేవుని నివాస స్థలాన్ని సూచించదు. ఆ పరలోకము పోయి క్రొత్త పరలోకము రాదు. పాఠంలో చెప్పబడినట్టు, ఆకాశము అనేది నూతన (ఆత్మసంబంధమైన) సృష్టి, పాత (భౌతిక) సృష్టికి భిన్నంగా. [13]"క్రొత్త భూమి" భౌతికమయ్యింది కాదు. Hugo McCord, *The Royal Route of Revelation* (Nashville: 20th Century Christian, 1976), 49. [14]మానవ ఆత్మకును యివ్వబడే ఆత్మసంబంధమైన దేహమునకును మధ్య వ్యత్యాసం నాకు తెలియదు. శరీరంలో ఉంటూ ఆత్మసంబంధమైన పరిధిని నేను అర్థం చేసికోలేను. వ్యత్యాసముంటుందని పౌలు అంటాడు. [15]Leon Morris, *Revelation*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 237. [16]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 263. [17]ఈ మాటలు 20వ అధ్యాయాన్ని సూచించవచ్చు. 20:13లో, "సముద్రము తనలోని మృతులనప్పగించెను. మరణము పాతాళలోకము కూడ తమలోని మృతుల నప్పగించెను." మరణము పాతాళలోకము అక్కరలేనందున, అవి తొలిగించబడ్డాయి (20:14). 21:1 చివరిలోని "సముద్రం" కూడ తొలిగింపబడింది. [18]ప్రకటన 2లో కన్పించే 4:6 నోట్సు చూడు. [19]యోహాను దినాల్లోని ప్రజలు సముద్రాన్ని భయానికి మూలమైనట్టు అనేకమంది రచయితలు నొక్కి చెప్పారు

(కీర్తన 107:25–28; యెషయా 57:20; యెహెజ్కేలు 28:8 చూడు). "సముద్రము యికను లేదు" అంటే, నమ్మకస్థులైనవారి నిత్య నివాసంలో భయము తొలిగింపబడుతుందని భావమట. [20]Frank Pack, *Revelation*, Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 61. "క్రొత్త" అనేదానికి గ్రీకులో మరో పదముంది *neos.* ఇది ప్రకటనలో కన్పించదు.

[21]Morris, 236. [22]ప్రకటన, 2లో 3:12పైన కామెంట్స్ చూడు. [23]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 240. బైబిల్లో మొదటి పట్టణపు ప్రస్తావన ఆదికాండము 4:17లో. [24]"తాను 'స్థలం సిద్ధపరచ' వెళ్లుతున్నానని యేసు ఎందుకు అన్నారు (యోహాను 14:2)? 'స్థలమనేది' (పరలోకం) యింతకు ముందే ఉంటే," నమ్మకమైనవారికి ఏర్పాటు చేయబడుతుందని ఆయన కేవలం నొక్కి చెప్పారు. ఆలాగే, ప్రకటన 21:2 తన ప్రజలైన (సంఘానికి) స్థలం (పరలోకం) దేవుడు సిద్ధపరచాడు. [25]"పరలోకమునుండి దిగివచ్చుట" అనే మాటలకు ప్రాథమిక ఉద్దేశం దైవికమైన ఆరంభమని (10:1; 16:21; 18:1; 20:1, 9 చూడు). [26]Robert Mounce, *The Book of Revelation*, The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 378. [27]21, 22 అధ్యాయాలలో మహిమపరచబడిన సంఘము – క్రైస్తవ యుగములో విమోచింపబడినవారే పరలోకానికి వెళ్లతారని సూచించడం లేదు. ఈ పుస్తకంలో "ఆత్మ యొక్క గృహము" అనే పాఠంలో ప్రకటన 21:12 మీద నోట్సు చూడు. పాత నిబంధనలో నమ్మకస్థులైనవారు సహితం అక్కడ ఉంటారని యితర లేఖనాలు చూపుతాయి. (ఉదాహరణకు, హెబ్రీయులకు 11:39, 40 చూడు.) హింసింపబడుతున్న సంఘాన్ని ఆదరించడానికి ప్రకటన ఉద్దేశింపబడినందున, ఈ రెండు అధ్యాయాలలో విజయం పొందిన సంఘమును దృష్టిలో నిలపడానికి కేంద్రమైయుంది. [28]Alfred Plummer, *"The Revelation of St. John the Divine," The Pulpit Commentary*, vol. 22, *Epistles of Peter, John & Jude, The Revelation*, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 510. [29]"గొఱ్ఱెపిల్ల పెండ్లి విందు" అని ఈ పుస్తకంలో వ్రాయబడియున్న పాఠాన్ని చూడు. [30]అందరు వినేలా భీకర ధ్వనిని మాట్లాడేవాడు ఉపయోగించాడు. బిగ్గరగా ఉన్న స్వరాన్ని యోహాను వినడం యిది ఇరవైయోసారో ఏదో.

[31]మాట్లాడేవాడు దేవుని కొరకు మాట్లాడాడు; ఆయనే స్వయంగా మాట్లాడలేదు ఎందుకంటె దేవుడు ప్రథమ పురుషలో పలుకబడ్డాడు. [32]గ్రీకు భాషలో "జనములు" అని (బహువచనంలో) ఉంది. ఎందుకంటె "ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిననుసరించి నడుచుకునేవారంటే ఆయన యిష్టపడతాడు" (అపొస్తలుల కార్యములు 10:35). [33]ఈ వాగ్దానాన్ని లేవీయకాండము 26:12, యెహెజ్కేలు 36:28లతో పోల్చు. [34]2 కొరింథీయులకు 6:17, 18 చూడు. [35]కన్నులనుండి ప్రతి బాష్పబిందువు తుడిచివేయుననే వాగ్దానం 7:17లో ముందుగానే చేయబడింది. ప్రకటన, 2లో కన్పించే 7:17పై నోట్సు చూడు. [36]6సి వచనాన్ని యెషయా 55:1తో పోల్చి చూడు. [37]Joe D. Jones, *Victory in Jesus* (Searcy, Ark.: By the author, 1990), 305. [38]గ్రంథములో "వ్రాయుమని" యోహాను పలుమార్లు చెప్పబడ్డాడు. ప్రతిసారి, అసాధారణమైన ప్రాముఖ్యతగలది లేదా బయలుపరచబడబోయేది. ఒకవేళ ఈ సందర్భంలో, తాను చూచిన, వినినదాని గూర్చి యోహాను ఎంతగా ఆశ్చర్యపోయాడంటే, తాను వ్రాయడానికి ఆగిపోయాడని కొందరు నమ్ముతారు. [39]గ్రీకులో "నేను" కాదు "నేనే అల్ఫాయు, ఓమెగయు." [40]అల్ఫాయు, ఓమెగయు మీద ముందు చార్టు చేసియుంటే, తిరిగి నీవు దాన్ని ఉపయోగించవచ్చు.

[41]"నాథా! ఎందాక" అనే 1:8పై నోట్సు "ప్రకటన 1లో," "ప్రభువు ఎరుగును" అని 1:18 మీద నోట్సు, 3:14సిపై నోట్సు ప్రకటన 2లో చూడు. [42]చివరి రెండు వాక్యములు సేకరించిన మూలము: D. T. Niles, *As Seeing the Invisible: A Study of the Book of Revelation* (New York: Harper & Brothers, 1961), 94. [43]"అల్ఫాయు, ఓమెగయు" అనే ప్రయోగం కొన్నిసార్లు తండ్రికి మరికొన్నిసార్లు కుమారునికి వాడబడినట్టుంది (1:8; 21:6; 22:13). వారు సన్నిహితంగా ఉన్నందున, వారిలో ఎవరికి అది వాడబడింది అనేది అప్రాముఖ్యం. [44]"జయించువారికి" కొనసాగింపబడే కార్యం. "జయించుతున్నవారికి" అని దాన్ని తర్జుమా చేయవచ్చు. జీవిత కాలాంతమువరకు పోరాటం. [45]" 'స్వతంత్రించుకొనుట' వారసత్వముగా పొందుట (మత్తయి 19:29; హెబ్రీయులకు 1:14; 1 పేతురు 3:9; మత్తయి 25:34; ఎఫెసీయులకు 1:14)" (Jones, 305). [46]ప్రకటన 1లో "గుండె జబ్బుతోనున్న సంఘంలోని" "జయించువారు" పై నోట్సు చూడు. [47]KJV "the fearful" అని అంటుంది. ఇది తప్పుడు భావాన్ని కలిగించవచ్చు. ప్రకృతి సంబంధమైన పిరికితనం గూర్చి యిది చెప్పడం లేదు గాని, సరియైన దాని చేయకుండ ఒకని ఆపే ముంచుకు వచ్చే భయం. భయపడినా

వారు ఏమి చేయాలో దాన్ని చేయుటయందు బహు ధైర్యము ప్రదర్శింపబడింది. [48]“అసహ్యులు” అనేది విగ్రహారాధనకు సంబంధించిన అసహ్యతను చూపడానికి బైబిల్లో ఉపయోగించబడింది. ప్రకటన 4లో, “బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు” అనేదానిలో 17:4, 5పై నోట్సు చూడు. [49]క్రైస్తవులు యితర క్రైస్తవుల పేర్లు చెప్పునట్లు బలవంత పెట్టబడ్డారు. కొందరు ఆ ఒత్తిడికి లొంగిపోయారు. [50]“దేవుని హెచ్చరికలను అలక్ష్యము చేసే అవివేకం” ప్రకటన, 3లో కన్పించే 9:21పై కామెంట్స్ చూడు.

[51]నేటి క్రైస్తవులకు వర్తింపజేయడానికి స్థలము చాలదు. ఒకవేళ నీవు అది చేయవచ్చు. 8వ వచనంలో ప్రస్తావించబడిన పాపములను concordanceలో చూడు. ఉదాహరణకు, పిరికివారు అనేదానికి 2 తిమోతి 1:7 నీవు వాడవచ్చు. హెబ్రీయులకు 10:38, 39. ఈ పాపాలు చేసినవారు తరువాత దేవుని యొద్దకు తిరిగి వచ్చేవారు – ఈ పాపములనుండి మారుమనస్సు పొందనివారు.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. నీకు క్రొత్తవంటే యిష్టమా? ప్రకటనలోని కొన్ని “క్రొత్త సంగతులేమి”?
2. ప్రకటన 21:1–22:5 భూలోకంలోని సంఘాన్ని వర్ణిస్తుందా లేక పరలోకమందు మహిమపరచబడిన సంఘాన్నా?
3. “క్రొత్త భూమి” భౌతికమైన భూమియా? “క్రొత్త ఆకాశము,” “క్రొత్త భూమి” అనే పదాలను యోహాను ఎందుకు ఉపయోగించాడు?
4. భూ సంబంధమైన పట్టణాలకు మంచి లక్షణాలుంటాయి చెడ్డ లక్షణా లుంటాయి. “నూతన యెరూషలేము” అనే ప్రయోగం ఏ మంచి లక్షణాలను మనస్సుకు తెస్తాయి?
5. 2వ వచనంలోని “పెండ్లి కుమార్తె” ఎవరు? ప్రభువు సంఘాన్ని గూర్చి పెండ్లి కుమార్తె అనే అలంకారం మనకు ఏమి చెప్పుతుంది?
6. దేవుడు మనతో “కాపురముండునని” 3వ వచనం అంటుంది. “నేరైన, చెడగొట్టబడని సహవాసము దేవునికిని, ఆయన ప్రజలకును మధ్య ఉండడమే విమోచన అంతటి గమ్యం” అని George Ladd అన్నాడు నీవు ఏకీభవిస్తావా?
7. 4వ వచనంలోని ఏ వాగ్దానము నీకు బహు ప్రశస్తమైనది? ఎందుకు?
8. 6వ వచనంలో “ఉచితముగా” అనే మాట ఎందుకు అంత ప్రాముఖ్యమైనది?
9. “అల్ఫా,” “ఓమెగ” అంటే ఏమి? తాను చెప్పింది దేవుడు చేస్తాడనే మన నమ్మకానికి, ఈ పదాలకు గల సంబంధమేమి?
10. 7, 8 వచనాల ప్రకారం, పరలోకపు దీవెనలు ప్రతి ఒక్కరి కొరకా? “జయించువానికి” అనే మాటకు అర్థమేమి?
11. 8వ వచనంలో పేర్కొనబడిన పాపాలు నేటికిని ఉన్నవా? అవి మన జీవితాలకు అంటుకోగలవా?
12. జీవితంలో ఒకడు “ఓడిపోయాడో,” “జయించాడో” చివరిలో తీర్మానించేది ఏమి?